మా కమల పెండ్లి

శ్రీరంగం జగన్నాథంగారు

౧

బారిష్టరు నారాయణమూర్తిగారు అక్కడ ప్రాక్టీసు చేసుకొనుచుండిరి. వారిది చాలా పెద్ద మేడ. ఆవీధిలోనే యున్న రామశాస్త్రిగారికిన్నీ వీరికిన్నీ చాలా పరిచయము నుండడంవలన రెండు కుటుంబముల వారును చాలా స్నేహముగానుండిరి. బారిష్టరుగారి కూతురు శేషమ్మకు, రామశాస్త్రిగారి కుమార్తె కమల అరవప్రాణం. "మల్లెపువ్వులు మాద్దాము మా పెరటికి రావమ్మా శేషూ" అంటే, "పొగడపువ్వు లేర్దాము మా పెరటికి రావమ్మా కమలా," అని ఇద్దరూ మాట్లాడుకునేవారు. బాలికాపాఠశాలలో కమల కన్నా తెలివైన పిల్ల లేరనేవారు.

"రమణమ్మగారూ! మా కమల, రత్నంలాంటిపిల్ల సుమండీ" అని ఇరుగుపొరుగు వారన్నప్పుడు ఎంత సంతోషం కలిగినా రమణమ్మ నవ్వుతూ "మా కమల పట్టిపెర్రిపిల్ల" అనేది. శేషమ్మ చాలా విద్యావతి కాదుగాని, గొప్ప దయార్ద్రహృదయ. ఒకసాయంకాలం కమల శేషమ్మ చేయి పట్టుకొని "శేషూ! మన ప్రేమబంధం మన వివాహములతో తెగిపోతుంది సుమీ" అని ఎంతో విషాదములో అన్నది. కమలా శేషమ్మలు ఒకరినొకరు కవుగలించుకొని వెక్కి వెక్కి ఏడ్చిరి. కొంతసేపయిన తరువాత శేషమ్మ సంతోషముగా "కమలా! మన ప్రేమబంధం తెగదు. మరచిపోయినా వేమో నీవు..." అని ఏమో చెప్పబోగా, కమల ఆమెను మరి మాట్లాడనియ్యకుండా ఒక్క ముద్దుతో ఆమెనోరు మూతవేసెను.

౨

ఆదివారం. బారిష్టరుగారి సతి పార్వతమ్మ. కమల, శేషమ్మ, వీరుముగ్గురు మేడగదిలో ఆనందముగా మాట్లాడుకొనుచుండిరి. శివాజీ, దయానంద సరస్వతి మొదలగు మహాపురుషుల చిత్రపటములలో అగోడ అలంకరింపబడియుండెను. టేబిలుమీద చిత్రవిచిత్రవర్ణములుగల ఆకులతో చేర్చి కట్టబడిన పూలగుత్తులు వానికై ప్రత్యేకముగా చేర్పడిన గాజుసీసాలలో నుంచబడెను. ఆపువ్వులు, ఆకులు, బారిష్టరుగారి పెరటిలోనివైనను, వానిని ఏరించి, అందముగాకట్టి, అమర్చిన రచనాచమత్కృతిమాత్రం కమలదే. పార్వతమ్మ "చూడవే శేషూ! కమల నేర్పు. ఎంత చక్కగా పూలగుత్తులు కట్టిందో" అన్నది. శేషమ్మ కమలవైపు మెచ్చుకోలుతోను, నవ్వుతోను కూడుకున్న ఓరచూపొకటి విసిరింది. ఇంతలో ఇంటిముందు మోటారాగినది. కమల శేషమ్మచెయ్యిని గట్టిగా పట్టుకున్నది. బారిష్టరు నారాయణమూర్తిగారున్నూ, ఒక యువకుడున్నూ మేడమీదికివచ్చిరి. పార్వతమ్మ ఆపుత్రవాడిని కవుగలించుకుని ముద్దుపెట్టుకున్నది. ఆతడు ఆమెకొడుకు విశ్వనాథం. ఇంగ్లాండులో చదువుకొనుచు స్వదేశం వచ్చినాడు. ఆనందంవల్ల కలిగిన ఆందోళన తగ్గిపోగానే పార్వతమ్మ పనులు చూచుటకు వెళ్లిపోయినది. నారాయణమూర్తిగారుకూడా మేడదిగిపోయినారు. శేషమ్మ అన్నతో హాయిగా మాట్లాడినది. "ఏమేకమలా! విశ్వనాథాన్ని పలుకరించావు కావు. అన్నయ్యా! క్రిందటేడు నీవు కమలకిచ్చిన పొగడపూలహారం ఇంకా దానిపెట్టెలో ఉన్నది" అన్నది శేషు. విశ్వనాథం, తన ఆలోచనాపూరితములైన నేత్రములను కమలవైపు త్రిప్పి "ఆపువ్వులహారం ఎప్పుడూవాడ"దన్నాడు. శేషమ్మకర్థంకాలేదు. కాని కమలకుమాత్రం ఆమాటలలో ఒక ప్రబంధం ఏర్పడింది.

3

విశ్వనాథం చిన్నప్పటినుండీ విద్యాలాలసుడు. తీరికగలవేళలలో చెల్లెలితో మాట్లాడునప్పుడుకూడా ఆమెనకు విద్యాప్రసక్తిచేయుచుండెడిది. ఆసమయములలో కమల, శేషమ్మకు సహాధ్యాయిని గనుక బారిష్టరుగారింట తరచుగానుండుట ఆశ్చర్యముకాదు. విశ్వనాథం చాలా బుద్ధిమంతుడనిన్నీ, ఉదార స్వభావుడనిన్నీ పేరుపొందినవాడు. 635 [illegible]న స్ఫుర

ప్రాపకాడు. కాని అతని గంభీరభాషణములలోను, మితవాదిత్వములోను, ప్రియోక్తులయందును, అణగియున్న ఉత్సాహకందని చక్కదనము అందర్నీ తన వైపు ఆకర్షించుకునేది. కమలావిశ్వనాథముల సహవాసం ఎవరికీ అగ్రజముగా కనపడలేదు. అవును; ఎందుకు కనపడవలెను. కాని ఒకరోజు శేషమ్మ ఇంటలేనప్పుడు కమలా విశ్వనాథులు మేడమీదనుంట చూచి పార్వతమ్మ నవ్వుతూ "కమలా, నీవు మా వాడ్ని పెళ్ళి చేసుకుంటావా?" అన్నది. కమలకు ఒకక్షణం మాటరాక తల వంచివేసినది. ఇది ఒక ఏడాది క్రిందటిమాట. ఆసంవత్సరమే, సంతోషమో విచారమో తెలియబడని అవ్యక్తనాదముతో, కమల, విశ్వనాథం చెయ్యిపట్టుకొని అతడిచ్చిన పొగడపూల హారం గ్రహించుట తటస్థించినది. ఒకరినొకరు ప్రేమించుకున్నారన్న సంగతి మాధిగా తెలిసి పార్వతమ్మ కొడుకును మందలించింది. "నాయనా! కమల చక్కనిపిల్ల. గుణవంతురాలు. కాని దానికీ నీకు వివాహం కానేరదు. దాన్ని మరెందుకు ప్రేమించాలి. నీ కింకొకపిల్లనిచ్చి పెండ్లిచేస్తా"మన్నది పార్వతమ్మ. విశ్వనాథం "ఎందుకు ప్రేమించాలి! ఎందుకా? సంగీతమునకు ఆనందానుభవమెందుకో, పువ్వులకు సౌందర్యసువాసనల ప్రకృతి ఎందుకో అందుకే. ఎందుకా ప్రేమించాలి? అది కమల గనుక, నేను విశ్వనాథాన్ని గనుక! అమ్మా!..." మరి చెప్పలేక పోయెను. పార్వతమ్మ పాపం సత్యకాలం మనిషి; తెల్లబోయింది.

౪

ఊళ్ళో అమ్మలక్కలందరూ మూకలు తిరవడం గుసగుసలాడడం మొదలుపెట్టిరి. "సుబ్బమ్మక్కా! శేషమ్మకేమి. వాళ్ళనాయన బారిష్టరు; ఎంతకాలం అయినా పెళ్లిచేయకుండా ఉంచేస్తాడు. గాని రమణమ్మ, కూతురికి పెళ్లి చేయకపోవడం బాగులే"దన్నది లచ్చమ్మ.

"అవునోశే, నువ్వెలాఅంటావుగాని రామశాస్త్రికి బుద్ధిఉండాలి, రమణమ్మ ఏంచేస్తుంది?" అన్నది సుబ్బక్క.

"పెద్దమనిషైంతరువాత గాంవోను కమలకు పెళ్లి చేస్తారు?" అన్నది వెంకమ్మ. "ఊరుకోవమ్మా చెప్తావు, ఇప్పటి కప్పుడే పెద్దమనిషి కావట్టు" అన్నది రామప్ప.

ఊరిలోకొన్నాళ్ళకు ఒకవదంతి పుట్టింది. కమలకేమో ఇప్పుడు పెండ్లిచేయరనిన్నీ, విశ్వనాథంచదువు పూర్తిఅయిన తరువాత వానికి కమలనిచ్చి పెండ్లి చేస్తారనిన్నీ, నారాయణమూర్తిగారు రామశాస్త్రిగారు మాట్లాడుకున్నారనిన్నీ. అందరూ ముక్కుమీద వేలుబెట్టుకున్నారు.

౫

కమలా విశ్వనాథములు ఒకరినొకరు ప్రేమించుకొనుటలో నిజముగా ఆశ్చర్యమేమీలేదు. కాని కొంత మందికి ఆశ్చర్యమే కాదు, కోపంకూడా కలిగింది. "కలరా, ప్లేగు మొదలగు ఇన్ని జబ్బులకు కారణములున్నవి. వానిని ప్రచారము చేయుటకు ప్రత్యేక క్రిమిసంతతులున్నవి. కాని ఈ ప్రేమ జాడ్యము ఎందుకు పుట్టినదో, ఏవిధమున ప్రచారమయినదో గ్రంథములలో ప్రమాణం కానరాలేదు," అన్నారు రెండు బళ్ల తాటాకుల పుస్తకాలు చదివిన నారాయణశాస్త్రిగారు. "వివాహం శాస్త్రవిరుద్ధం. బారిష్టరుగారు నియోగులు. రామశాస్త్రిగారు ద్రావిడ్లు. ఈ రెండు శాఖలవారికీ ఎక్కడైనా సంబంధం కలిగిందంటే, రెండు కర్రల రాపిడివల్ల నిప్పు ఎలాగు పుట్టుందో, అలాగే పెద్దమంట పుట్టి లోకాన్ని తగలబెట్టేస్తుందని, భగవంతుడు వేదం-- చెప్పినాడు. ఇలాంటి వివాహానికి సంఘం ఒప్పుకుంటుందా? ఎంతమాట" అన్నారు వెంకటావధాన్లుగారు. రమణమూర్తి అనే యువకుడొక ముసలాయనతో "అయితే ఒకరినొకరు ప్రేమించికొనుట తప్పా? నేరమా?" అన్నాడు. ఆ ముసలాయన "అయ్యో వెర్రిపిల్లవాడా! ప్రేమ యేమిటోయి?

పూర్వం ప్రేమ అంటూ ఒకటుండేది కాదు. మీా తాత నడుగు. ఆయన మహానుభావుడు; పూర్వా చారపరాయణుడు. ఇంగ్లీషు చదువులు రాగానే అన్నీ చిత్రాలు పుట్టాయి" అని చాలా తెలిసిన వాడు గనుక ఒక చిన్న నవ్వు నవ్వినాడు.

౬

విశ్వనాథం సీమలో జదువుకొని స్వదేశం వచ్చినాడు. కమలా విశ్వనాథముల పెండ్లి నిశ్చయమైనది. "రామశాస్త్రిగారి పిల్ల కమలను బారిష్టరుగారి కుమార్డు విశ్వనాథంకే యిచ్చి పెండ్లిచేస్తారట. వాళ్లకివాళ్లకి వివాహం శాస్త్రవిరుద్ధం కాదూ? అందుచే వాళ్లు అలాగు పెండ్లికాని చేసుకొంటే, మన మందరము కలసి, ఒక మీాటుంగుచేసి, వీరిని సంఘబాహ్యులనుచేయాలి. వాళ్ల గర్వమును పోగొట్టాలి" అని డబ్బా డుబ్బామని రెండుపట్ల పొడుము యీా ముక్కున ఆ ముక్కున పీల్చి ఒక తుమ్ము తుమ్మి, ముక్కు ఒక్కమాటు నులుపుకున్నాడు వెంకటావధాన్లుగారు. "ఇలాగు రామశాస్త్రిగారు వివాహం చేస్తే మన సనాతనధర్మములకు లోటు గనుక మన మందరముకలసి వారిని సంఘబాహ్యులను చెయ్యాలి" అన్నారు నారాయణ శాస్త్రిల్లుగారు.

రామన్నభట్టుగారు లేచి, "ప్రస్తుతముయున్న సర్కారు రూలుప్రకారము సంఘబాహ్యులంటే వేయి రూపాయిలు జరిమానా వేస్తారుగదా! అలాగు మనం వారిని సంఘబాహ్యులంటే వారు దావా చేస్తే యెవరు రూపాయిలు యిచ్చుకొంటారు?" అన్నాడు. నారాయణ శాస్త్రిలుగారు లేచి "అయితే మనం అందరము వెలిఅని అనకుండా వాళ్లయింటికి వెళ్లడము మానివేదాం". అన్నారు. "అలాగు యెలాగౌతుంది. ఒకవేళ వాళ్లు సంభావనకు రమ్మన్నట్లయితే భోజనం మాట యేమిటిచేస్తాం" అన్నారు రామన్నభట్టుగారు. "భోజనానికిరమ్మంటే మాకు తీరుపాటు లేదూ, మేము రాజాలమందాము" అన్నా రవధాన్లుగారు. "ఇది బాగున్నది. ఔను. నిజమే! మనం భోజనం మానివేసి దక్షిణలు పుచ్చుకొనివచ్చుట మంచిది" అన్నారు రామన్నభట్టుగారు.

౭

రామశాస్త్రి తనకూతురు కమల పెండ్లి చేయించుమని పిలవడానికి వెంకటావధాన్లుగారి యింటికి వెళ్లాడు. "అవధాన్లుగారూ! నమస్కారమండోయి" అని యింటిలోనికి వెళ్లినప్పటికి అవధాన్లు సంధ్యావందనం చేసుకొని బయటకువచ్చి "ఓహో?...... శాస్త్రిగారా! యీామధ్య మీారు కనుపించడం లేదే? ఊళ్లోలేనన్నారా!"

"ఆఁ లేకేమి? యేవో కొన్ని వ్యవహారాల్లో తిరుగుచున్నాను. అంచేత కనుపించడం లేదు."

"నా కుమార్తె కమలకు పెండ్లి యెల్లుండి దశమినాడు పగలు $2\frac{1}{2}$ గంటలకు నిశ్చయించినాము. గ్రామస్థులందరిని తీసుకొనివచ్చి సానుకూలముగా పెండ్లి చేయించవాలి. మీారు కాస్త వేగిరముగా దయచేస్తే బాగాయుంటుంది."

"ఆఁ......అలాగే—వివాహము మీా యింటనేనా? కట్నాలు కానుకలు ఉన్నాయా?"

"అబ్బే! ఏమీా లేవండీ. యథాశాస్త్రముగా పెండ్లి జరుగుటే కావలసింది నేను వెళ్లుచున్నాను. మీారు తప్పక వేగిరముగా దయచేయాలి సుమండీ, వెళ్లుచున్నాను."

వెంకటావధాన్లు వీధిలోనికి వెళ్లి తక్కిన తన వైదికబృందముతో "రామశాస్త్రిగారింట పెండ్లి యీావేళ. మీారు యావన్మంది వచ్చి ఆశీర్వచనను చెయ్యవలసిం"దని చెప్పి తాను రామశాస్త్రిగారి గృహమునకు పెండ్లి చేయించుటకు వెళ్లాడు. ఇంతలో తక్కిన బృందమంతా చేరుకొన్నారు. పెండ్లివారు సంసిద్ధముగానుండుటచే పెండ్లికి ఉపక్రమించుచూ యని మంగళాస్నానం లగాయతు మంగళసూత్ర ధారణపఱకూ విధిగా జరిపించాడు. బ్రాహ్మణ

637

ఆశీర్వాదము జరిపించారు. కాని దక్షిణలకు మాత్రం శాస్త్రులు నారాయణమూర్తి లేచి, "తమ యావన్మంది వైదికబృందము యిచ్చట భోజనంచేసి తాంబూలములు అందుకొని పోవలసిందని మా ప్రార్థన. అలాగు భోజనం చేయనివారు తాంబూలాని కవర్లు" అనునప్పటికి "అన్నా చచ్చాముగా" అని కొంతమంది 'మా యింట నంది కేశ్వరుని నోము. మేము రాలేమండీ' అనియు, 'మా యింట దేవతార్చన' అని మరికొంతమందియు, ఈలాగున తలో విధముగా చెప్పి తప్పించుకొనుచున్నారు. కాని పైసా పోతుందన్న ఆశ చేత కాని, 'నేను నానంటే వాళ్లు రారుగదా! అప్పుడు నేను ఒక్కన్నే వెళ్లి భోజనంచేస్తే నా పైసా నాకువస్తుందిగదా' యని యెవరి మనస్సులో వారు నిశ్చయించుకొని, యింటికి వెళ్లి పోయినారు. అందరూ యింటికి వెళ్లి యెవరిమట్టుకు వాళ్లు మడులు కట్టుకొని, యెవ్వరిమట్టుకు వాళ్లు ఒక్కరే బయలుదేరినారు. తీరా రామశాస్త్రిగారి యింటికి వచ్చినప్పటికి వీరికి వారు వారికి వీరు తారసపడ్డారు. యేమండోయి అంటే యేమండోయి అని ఒకరినొకరు చూచుకొని, చిన్న నెవ్వులు చేసుకొన్నారు. ఎవ్వరికైన ప్రపంచమునందు ఒక్కమోస్తరుగా నడవదు. అందుచే మన ప్రాయశ్చిత్తము మనము అనుభవించినాము. ఇకమీద మన మెవ్వరికిగాని జాతివెలియనరాదని నిశ్చయించుకొనిరి. కడుపునిండ తిని దక్షిణ తాంబూలములతో సంతోషముగ ఇండ్లకేగిరి.

"సౌభాగ్యవతీభవ"

కొమ్మనమంచి జోగయ్యశర్మగారు

౧

సీ॥ జలకంబులార్చి క్రొంజవులీను కేశబంధము త్రికాగ్రంబుపై తాండవింప
కస్తూరితిలకంబు కాటుకరేకలున్ మోముపై దాగిలిమూతలాడ
అధరసముద్భూతహాసాంకురంబులు చెక్కుటద్దములనాశ్వీరదింప
కెందమ్మిపూలపోల్కిని చీరకుచ్చిళుల్ బించుటందియల చుంబించుచుండ
సకియ! శ్రావణశుక్రవాసరమునందు
అంబఁబూజింప జపవేదికాంతరమున
హస్తములమోడ్చువిన్ను నే నరసినంత
వినుము ప్రేయసీ, నన్ను నే విస్మరింతు.

౨

సీ॥ జరిలేనిమెద్దిరయోతలఁపుతో దేవిని మించుపూవులను బూజించునపుడు
పేడియలిచ్చునాశీర్వచనాక్షత లంజలిపుటముతో నందునపుడు
వందనంబాచరింపఁగఁ బున్నెపుంజెలుల్ నిన్ను దీవనలమన్నించునపుడు
నేనుచేయించియిచ్చినభూషదాల్చి నన్నరగన్ను మోడ్పుతో నరయునపుడు.
కాంచి, హర్షాశ్రుకణములు కంటికొనల
జాలువార, విశాలవిశ్వంబునందు
ధన్యుఁడను నేనెయంచు గాద్గదికతోడఁ
బాడుకొందును ప్రేయసీ! భావగీతి.